కాళేశ్వరం కూలిందని బిఆర్ఎస్‌ను రద్దు చేసుకున్నారా?

- బిఆర్ఎస్ కొల్లగొట్టిన భూములు బయటికి తీయండి : సిఎం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఒకరిద్దరు తప్పులు చేస్తే గ్రామ పాలన వ్యవస్థనే రద్దు చేసిన బిఆర్ఎస్ పాలకులు నిర్మించిన కాళేశ్వరం కూలిపోతే ఆ పార్టీని రద్దు చేసుకున్నారా? అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేవలం ధరణి పేరుతో భూములు కొల్లగొట్టేందుకు అధ్వాన్నంగా గ్రామపాలనా వ్యవస్థలో కీలకమైన విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని ఆయన విమర్శించారు. ఇంట్లోకి ఎలుక వస్తే ఆ ఎలుకను బయటికి పంపిస్తారే తప్ప ఆ ఇంటిని తగలబెట్టుకోరన్నారు. వీఆర్వో వ్యవస్థను రద్దు చేయాలని ముందే నిర్ణయించుకుని చంపే ముందు కుక్కను పిచ్చి కుక్కలా చిత్రీకరించినట్టు ప్రజల్లో విఆర్ఓ వ్యవస్థపట్ల విపరీతమైన దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. ఆ మచ్చను తొలగించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ పాలకుల భూముల భాగోతాన్ని బయటికి తీయాలని, గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నూతనంగా నియమితులైన 6,860 మంది గ్రామ పాలనాధికారుల నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడంలోనూ రెవెన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించారని అభినందించారు. కొమురం భీం నుంచి 2023 ఎన్నికల వరకు జరిగిన అనేక పోరాటాలు తెలంగాణలో భూమి చుట్టూనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. జల్, జమీన్, జంగల్, భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగించిన పోరాటాలు, వీరనారి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి లాంటి యోధుల తిరుగుబాటు అంతా భూమి కోసమేనని తెలిపారు. వెరిరె రాంచంద్రారెడ్డి వేలాది ఎకరాల భూమి పంపిణీతో పోచంపల్లి భూదాన్ పోచంపల్లిగా పేరుగాంచిందన్నారు. దున్నేవానిదే భూమి అని నినదించిన నక్సల్బరి పోరాటంతో నాటి ముఖ్యమంత్రి పివి నర్సింహారావు, నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఒప్పించి వ్యవసాయ భూములపై సీలింగ్ తెచ్చి 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలు పోడు వ్యవసాయం కోసం పంపిణీ జరిగిందని చెప్పారు. తెలంగాణలో భూమిని చెరబట్టి ఆధిపత్యం చేయాలనుకున్న ప్రతి సందర్భంలో అలాంటి వారిని దింటలాకు తరిమికొట్టిన పోరాట చరిత్ర ప్రజలకుందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ధరణి నుంచి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయంగా భూభారతి చట్టాన్ని తెచ్చి నిబంధనలు రూపొందించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పాలకుల భూసమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుపడి ఆ నెపాన్ని రెవెన్యూ వ్యవస్థ మీదికి నెట్టడంతో ప్రజలు కోపోద్రిక్తులైన ఇబ్రహీంపట్నం హత్యలు, సిరిసిల్ల నిరసనలను సిఎం ఈ సందర్భంగా ఉదహరించారు.

అర్ధరాత్రి ఒంటి గంట వరకు మెట్రో సర్వీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గణేష్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ప్రయాణికులకు హైదరాబాద్ మెట్రో శుభవార్త చెప్పింది. అన్ని మెట్రో స్టేషన్ల నుంచి శనివారం ఉదయం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు మెట్రో రైలు సర్వీసులు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు. దీంతో నిమజ్జనాన్ని చూసేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండనుంది. మెట్రో రైల్ సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B. NAGAR
O.S.No. 579 of 2025

Between:
Chejarla Subbaratnamma and others ...Plaintiffs
And
Tahsildar, Balapur mandal and another ...Defendants

NOTICE

To
All concerned. ...Defendant No.2

Take notice that the above suit filed for Declaration that plaintiffs are legal heirs of deceased late Chejarla Mallikarjuna Rao, S/o Chejarla Adi Sheshaiah, viz. 1) Chejarla Subbaratnamma, W/o late Chejarla Mallikarjuna Rao, aged 59 years, Occupation: House wife, 2) Chejarla Sreenivasa Rao, S/o late Chejarla Mallikarjuna Rao, aged 41 years, Occupation: Private Employee, 3) Kotipalli Anuradha, W/o Kotipalli Venkat Rao, aged 37 years, Occupation: House wife, 4) Chejarla Balaji, S/o late Chejarla Mallikarjuna Rao, aged 35 years, Occupation: Private Employee, all are r/o H.No.3-118/1, Z.P.H. School, Badangpet, Balapur mandal, Ranga Reddy district. The case is posted on **26-09-2025** for appearance of parties. Whoever have any objection in the above matter, appear on the above date before the Hon'ble Court, otherwise the Suit will be decided in favour of the plaintiffs.

"By the Order of the Court"
Date:5-9-2025
Hyderabad.

P. Jagadeeshwar Reddy,
L. Raghavender Reddy,
Advocates,
Flat No.405, City Centre Apartment, Beside South India Shopping Mall, Near Metro Pillar No.1612, Margadarshi colony, Kothapet, Hyderabad 500 035.
Cell No.9440296373 & 9700589489.

దావా సమస్య
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.1103/2021

బిట్వీన్:
తోట కుమారి ....వాది
మరియు
పాలిశెట్టి సరస్వతి వగైరాలు .... ప్రతివాదులు

టు,
2వ ప్రతివాది: కదమునూరి శేక్ పార్వతి,శ్రీ.కోటేశ్వర రావు, నివాసం.ఫ్లాటు నెం.47306,బస్ డిపో దగ్గర,యాదవ్ నగర్,రాజీవ్ గాంధీ నగర్, హైదరాబాద్,రంగా రెడ్డి జిల్లా, తెలంగాణ.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. శ్రీ కోర్టు వారు ది. 24-09-2025వ వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది.24-09-2025

జూపూడి రంగరాజు,
జూపూడి యుక్త దత్,
వాది తరపు అడ్వకేట్స్,
రైలు పేట, గుంటూరు.

PEETI SECURITIES LIMITED
CIN: L67190TG1994PLC018779
Registered office: 7-3-81/1, Old Kurnool Road, Kattedan, Hyderabad-500077

31వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఈ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

కంపెనీ యొక్క 31వ వార్షిక సర్వసభ్య సమావేశం (AGM) మంగళవారం, 30 సెప్టెంబర్, 2025న [illegible]

వెబ్‌సైట్: https://peetisecuritieslimited.com/wp-content/uploads/2025/09/Peeti202425.pdf.
ఫోన్ నంబర్. 040-23202465 ... 9963114257, ... peetisecuritiesltd@gmail.com

బైరెక్టర్ల బోర్డు ఆదేశం మేరకు
పీటీ సెక్యూరిటీస్ లిమిటెడ్ కోసం
సం/-
శ్రీ. సందీప్ పీటీ
డైరెక్టర్ & మేనేజింగ్ డైరెక్టర్
స్థలం: హైదరాబాద్
తేదీ: 05-09-2025

INNOCORP LIMITED
CIN: L99999TG1994PLC018364
Registered office: 8-2-269/C/100, Second Floor, Behind SBI Kohinoor Branch, Road No-2, Banjara Hills, Hyderabad, TG 500034 IN

31వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఈ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

వెబ్‌సైట్: http://www.innocorpltd.com ... info@innocorpltd.com

బైరెక్టర్ల బోర్డు ఆదేశం మేరకు
ఇన్నోకార్ప్ లిమిటెడ్ కోసం
సం/-
(శ్రీ. ప్రసాద్ వి ఎస్ ఎస్ గారపాటి)
వైర్మన్ & హోల్‌టైమ్ డైరెక్టర్
స్థలం: హైదరాబాద్
తేదీ: 05-09-2025

SOPHIA TRAEXPO LIMITED
CIN: L21000TG1983PLC113227
Registered office: 6-3-1090/B/1 & 2, 4th floor, Mayank Towers, Raj Bhavan Road, Somajiguda, Khairatabad, Hyderabad, Telangana- 500082, India.

42వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం), ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

www.sophiatraexpo.com ... www.bseindia.com ... www.evotingindia.com

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For SOPHIA TRAEXPO LIMITED
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-09-2025
DIN:00905266

CITI PORT FINANCIAL SERVICES LIMITED
CIN: L65991TG1992PLC065867
Registered office: H No. 64&71(O), 255 & 256 (N) Flat No 5c, 5th Floor, Doyen Habitat, Srinagar Colony, Hyderabad -500073

33వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఈ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

https://citiportfinancialservices.com/wp-content/uploads/2025/09/Citiport202425.pdf ... infocitiport@gmail.com

బైరెక్టర్ల బోర్డు ఆదేశం మేరకు
సిటీపోర్ట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కోసం
సం/-
స్థలం: హైదరాబాద్
తేదీ: 05-09-2025

In The Court of The Principal Junior Civil Judge : Gudur, A.P.
O.S.No. 228 / 2024

Rayapaneni Siva Prasad - Plaintiff
Vs
1. Rayapaneni Mallikarjuna Rao and 4 others - Defendants

Notice

To
D1. Rayapaneni Mallikarjuna Rao
S/o Late Krishnama Naidu
Residing at D.No.1-14/PR Villa No.7
Potlapalli Residency, Myapur, Hyderabad
Telangana State.
D4. Rayapaneni Maheswar Naidu
S/o Late Krishnama Naidu
Residing at D.No.8-2-293/82/A/1126
Road, No.54, Near Peddamma Temple
Jubilee Hills, Hyderabad
Telangana State.
D5. Ratnala Hymavathi
W/o Satyanarayana
Residing at 101, Santhi Nivas, Road No.5
Opp: Andhra Bank, Manikonda,
Puppala Guda, K.V.Ranga Reddy District,
Telangana State.

పై నెంబరు కేసులో వాది మీ మీద పైవారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తేది-9-2025వ** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం**లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేల్పు ఉమేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు. ఏ.పి.

నోటీసు
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
E.P.No.65/2002 in O.S.No.39/1988

బిట్వీన్ :
1.నేలపోలు వెంకటరావు (Died)
2.నేలపోలు గోపేశ్వరమ్మ (Died)
3.నేలపోలు రామచంద్రరావు & 10 అదర్స్ ...డి.హెచ్.ఆర్లు

మరియు
1.క్రొఅల లక్ష్మీకాంతం (Died)
2.పుల్లెపు శ్రీనాథ్ బాబ్జీ (Died)
3.క్రొఅల కృష్ణయ్య & 6 అదర్స్ ...జె.డి.ఆర్లు

4వ జె.డి.ఆర్ :
బందారు అనంతలక్ష్మి, W/o.సత్యనిరంజన్ శ్రీనివాస్, వయస్సు 54 సం, గృహిణి, రహమత్ నగర్, యూసఫ్ గూడ, హైదరాబాద్, Hyderabad, HYD City Civil Courts.

పై E.P.నంబరు 11,12,13 డి.హెచ్.ఆర్లు EP షెడ్యూలు ఆస్తిని తమ పేరున సేల్ డీడ్ రిజిస్టర్ కొరకు డ్రాఫ్ట్ సేల్ డీడ్ దాఖలు చేసియున్నందున సదరు డ్రాఫ్ట్ సేల్ డీడ్ పై మీ అభ్యంతరములు కొరకు ది.23-09-2025 తేదీ వాయిదా అయి ఉన్నది. సదరు ది.23-09-2025 తేదీ ఉదయం గం.10-30 ని॥లలాయతూ పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని హాజరై డ్రాఫ్ట్ సేల్ డీడ్ పై మీ అభ్యంతరములు తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును అను మూలముగా తెలియచేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

కాశ్లకూరి కుసుమ హరనాథ్
తాడేపల్లిగూడెం, న్యాయవాది, తాడేపల్లిగూడెం.
తేది.04-09-2025 సెల్: 9963954564

BIKEWO GREEN TECH LIMITED
CIN: L74999TG2016PLC113345
Registered office: H.No. 1-90/7/B/38, Flat No. 201, 2nd Floor, Lakshmi Sai Damam, Road No. 5, Patrika Nagar, Madhapur, Hyderabad, Shaikpet, Telangana, India, 500081

09వ వార్షిక సర్వసభ్య సమావేశం, ఇ-ఓటింగ్ మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

www.bikewo.in ... cs@bikewo.in

బైకెవో గ్రీన్ టెక్ లిమిటెడ్ కోసం
సం/-
మనీష్ కాబ్రా
వైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్
స్థలం: హైదరాబాద్
తేదీ: 05-09-2025

FOURTH GENERATION INFORMATION SYSTEMS LIMITED
CIN No. L72200TG1998PLC029999
Regd. Off: Flat No 301, SaaiPriya Apartment, H.No 6-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad, Telangana – 500082. T.No: 040-23376096;
e-Mail: info@fgisindia.com, Website: www.fgisindia.com

27వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

[illegible]

www.fgisindia.com ... www.evotingindia.com ... helpdesk.evoting@cdslindia.com

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
For Fourth Generation Information Systems Limited
సం/- సి.వి.ఎస్.సోమశేఖర్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
తేదీ: 05-09-2025
ప్రదేశం: హైదరాబాద్
DIN: 02441810

SUPRA TRENDS LIMITED
CIN: L56100TG1987PLC007120
Registered office: Office No.6, Plot 20, HUDA Techno Enclave, HITEC City, Madhapur, Hyderabad, Telangana, India, 500081.

38వ ఏజిఎం మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

[illegible]

www.supratrends.com ... www.bseindia.com ... www.evotingindia.com ... investor.relations@vccipl.com

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For SUPRA TRENDS LIMITED
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-09-2025
DIN: 08644720

BHUDEVI INFRA PROJECTS LIMITED
CIN: L45100TS1992PLC175723
Registered office: 1-8-303/48/13/202, 302, 3rd Floor, Arya One, Sindhi Colony, S.P. Road, Secunderabad, Hyderabad, Telangana, 500003, India.
Email: cs@bhudeviprojects.com, Website: https://www.bhudeviprojects.com/

33వ ఏజిఎం మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

[illegible]

www.bhudeviprojects.com ... www.bseindia.com ... www.evotingindia.com ... investor.relations@vccipl.com

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For BHUDEVI INFRA PROJECTS LIMITED
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 05-09-2025
DIN: 09463033

గిఫ్టింగ్ విభాగంలోకి స్విగ్గీ

హైదరాబాద్ : పండుగ సీజన్‌లో ఆన్ డిమాండ్ తక్షణ బహుమతుల ప్లాట్‌ఫాం 'గిఫ్టబుల్స్'ను ప్రారంభించినట్లు స్విగ్గీ తెలిపింది. ప్రస్తుతం దీన్ని బెంగళూరులో అందుబాటులోకి తెచ్చామని.. త్వరలోనే మరిన్ని మెట్రో నగరాలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. కేకులు, పువ్వులు, ఎలక్ట్రానిక్స్ తదితర 10వేల పైగా ఉత్పత్తులను ఒకే ఆర్డర్‌లో 10-60 నిమిషాల్లో డెలివరీ చేయనున్నట్లు ఆ కంపెనీ స్విగ్గీ సహవ్యవస్థాపకుడు ఫణి కిషన్ తెలిపారు.

డిజైన్ డెమోక్రసీ ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్ : భారతదేశ ప్రీమియర్ డిజైన్, ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ అయినా డిజైన్ డెమోక్రసీ 2025 హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైటెక్స్‌లో సెప్టెంబర్ 5-7 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ప్రదర్శన శుక్రవారం వేడుకగా ప్రారంభమైంది. 120 పైగా బ్రాండ్‌లు, 80 పైగా స్పీకర్లు, 15,000 సందర్శకులు హాజరు కానున్నారని నిర్వాహకులు శైలజా పట్వారీ, పల్లికా శ్రీవాస్తవ్, అర్జున్ రతి తెలిపారు. డిజైన్ డెమోక్రసీ డిజైన్ పర్యావరణ వ్యవస్థలో సంబంధాలను పెంపొందిస్తుందన్నారు.

బరోడా బిఎన్‌పి పారిబాస్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బరోడా బిఎన్‌పి పరిబాస్ కొత్తగా బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇది సెప్టెంబర్ 15 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది. ఈ ఎన్‌ఎఫ్‌ఒలో నెలకు కనీస ఎస్ఐపి రూ.500గా నిర్ణయించింది. ఈ ఫండ్ ద్వారా పెట్టుబడిదారులు బహుళ తరాల వ్యాపార విభాగాల్లో భాగస్వామ్యం సాధించవచ్చని బరోడా బిఎన్‌పి పారిబాస్ అసెస్‌మెంట్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ ఈక్విటీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సంజయ్ చావ్లా పేర్కొన్నారు.

ట్రంప్ బరితెగింపుపై మోడీ నోరు మెదపరే

- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి
- ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ బరితెగించి మాట్లాడుతూ సుంకాలు విధించినా.. దేశ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటున్నా ప్రధాని నరేంద్ర మోడీ నోరు మెదపడం లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య మండిపడ్డారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని శ్రామిక భవన్‌లో 'భారత ప్రయోజనాలపై ట్రంప్ దాడి - భారత ప్రభుత్వ వైఖరి' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోతున్నాయని, విద్య, వైద్యం ఖర్చులు భరించలేని స్థాయికి చేరుకున్నాయని అన్నారు.

ఎన్నికల కమిషన్‌ను ఉపయోగించుకుని ఎన్నికలను తారుమారు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విధంగా హర్యానా, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి అధికారంలోకి వచ్చిందని, బీహార్‌లో 65 లక్షల 50 వేల ఓటర్లను ఎస్ఐఆర్ పేరుతో తొలగించిందని వివరించారు. బిజెపి ఎక్కడ ఓడిపోతుందనుకుంటుందో అక్కడ వ్యతిరేక ఓట్లను తొలగిస్తోందని, దీనిపై బీహార్‌లో అన్ని ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం నడుస్తోందని చెప్పారు. అందుకే దేశ ప్రజలంతా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం పోరాటంలోకి రావాలని సిపిఎం పక్షాన పిలుపునిచ్చారు. ప్రజల నుంచి వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మతం పేరు మీద విభజన తీసుకురావడానికి కుట్ర పన్నుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఎ.మహేశ్వరి అధ్యక్షత వహించగా.. జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, నాయకులు జి.జ్యోతి, ఎన్.బిక్షపతి, బూడిద గణేష్, దొమ్మేటి కొమరయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య

బిజెపి అనుకుంటే 24 గంటల్లో బిసి రిజర్వేషన్లు

- స్థానిక ఎన్నికల కంటే రిజర్వేషన్లే ముఖ్యం : మహేశ్‌కుమార్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో చర్చించి చట్టాన్ని తీసుకొచ్చామని టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. రిజర్వేషన్లపై ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించకుండా తొక్కిపెట్టిందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుకుంటే 24 గంటల్లో బిసిలకు రిజర్వేషన్లు దక్కుతాయని చెప్పారు. సెప్టెంబర్ 30లోపు హైకోర్టు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిందనీ, అయితే కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను హైకోర్టు దృష్టికి తీసుకెళతామని చెప్పారు. స్థానిక ఎన్నికల కంటే తమ పార్టీకి బిసి రిజర్వేషన్లే ముఖ్యమన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తాను కేంద్రంపై తమ పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు.టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సిఎల్‌పి కార్యాలయంలో విలేకర్లతో మహేశ్‌కుమార్ ఇష్టాగోష్టిలో మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు అసలు దోషి కేంద్ర ప్రభుత్వమేనని విమర్శించారు. ఈ విషయంలో బిజెపి, బిఆర్‌ఎస్ నాయకులు రైతులను రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. రైతులు ఆందోళన చెందొద్దని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీవిద్య

- స్పీకర్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా
- తక్షణమే సిఎంతో మాట్లాడుతానని స్పీకర్ హామీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలని, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయం ఎదుట శుక్రవారం అంగన్‌వాడీలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఆర్‌డిఒ కార్యాలయం నుంచి స్పీకర్ క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఆర్.మహిపాల్, భారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యాబోధన బాధ్యతను అంగన్‌వాడీలకు ఇవ్వాలన్నారు. ఆరేళ్ల లోపు పిల్లలకు ప్రయివేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. ప్రీ ప్రైమరీ పిల్లలకు చదువుతో పాటు పౌష్టికాహారం ముఖ్యమని, ఐసిడిఎస్ అదే లక్ష్యంతో పనిచేస్తోందని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఐసిడిఎస్ వ్యవస్థ కుప్పకూలిపోతుందని తెలిపారు. ఐసిడిఎస్ బలోపేతానికి నిధులు కేటాయించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఖాళీలను భర్తీ చేయాలని, తమపై అదనపు భారం మోపవద్దని కోరారు. పోటీ సెంటర్లను రద్దు చేయాలని, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడితో పాటు కొడంగల్‌లో సిఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీల ధర్నాకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నవీన్‌కుమార్, నాయకులు లక్ష్మణ్ మద్దతు తెలిపారు.

సిఎంతో మాట్లాడుతా : స్పీకర్ హామీ

అంగన్‌వాడీ ధర్నాపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ స్పందించారు. వారి సమస్యలను విని సానుకూలంగా స్పందించారు. అంగన్‌వాడీల డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి.. పోటీ సెంటర్లు రాకుండా చూస్తానని తెలిపారు. అంగన్‌వాడీలకే ప్రీ ప్రైమరీ పిఎం శ్రీవిద్యను అప్పగించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు లక్ష్మి, భారతి, విజయలక్ష్మి, నిర్మల, కవిత, యాదమ్మ, సత్యమ్మ, మంజుల, సుజాత, యాదమ్మ, సత్యమ్మ, భారతి, మనోహర, లక్ష్మి, భాగ్యలక్ష్మి, అండాలు, తారాబాయి, విజయబాయి, లక్ష్మీబాయి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఔషధాలపై జీరో జిఎస్‌టి కోసం పోరాటం

- టిఎంఎస్‌ఆర్‌యు సంయుక్త ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఔషధాలపై జీరో జిఎస్‌టి సాధించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ సంయుక్త ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఔషధాల ధరలు పెరగకుండా కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధరల తగ్గుదలతో పాటు మందులను అధిక ధరలకు అమ్మకుండా పటిష్టమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు చవకగా మందులు అందేంత వరకు తమ ఉద్యమం ఉంటుందని స్పష్టం చేశారు. జిఎస్‌టి 56వ కౌన్సిల్ ఔషధాల తగ్గుదలకు సంబంధించి కొన్ని నిర్ణయాలను తీసుకుంది. జీవనాధార మందులు (లైఫ్ సేవింగ్ మెడిసిన్స్)కు జిఎస్‌టిని 12 శాతం నుంచి జీరోకు, కేన్సర్, అరుదైన వ్యాధులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు రోగులు ఉపయోగించే 3 రకాల మందులపై 5 శాతం నుంచి జీరోకు, ఇతర అన్ని మందులపై జిఎస్‌టిని 12 శాతం నుంచి 5 శాతానికి, సర్జికల్, డెంటల్, వెటర్నరీ తదితర వాటిలో ఉపయోగించే వైద్య పరికరాలపై 18 శాతం నుంచి 5 శాతానికి, డయాగ్నస్టిక్ కిట్స్ తదితరాలపై 12 శాతం నుంచి 5 శాతానికి జిఎస్‌టిని తగ్గించింది. ఇప్పటికే మందుల ధరలు పెరిగి ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ధరల తగ్గుదల కోసం ప్రభుత్వాలతో ఒకవైపు సంప్రదింపులు జరుపుతూనే, యూనియన్ అనేక పోరాటాలను చేసిందని ఆయన గుర్తుచేశారు. ఎక్సైజ్ డ్యూటీ, స్టేట్ ట్యాక్స్, జిఎస్‌టిల పేరుతో ప్రజలపై భారం వేయడం తగదని హితవు పలికారు. ప్రభుత్వ అధికారులకు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించామని, జిఎస్‌టి 400 సబ్ యూనిట్లను కూడా కోరినట్టు తెలిపారు. ప్రస్తుతం తగ్గించిన జిఎస్‌టి ప్రజలకు కొంతమేరకే ఉపశమనం కలిగిస్తుందే తప్ప ప్రస్తుతం ఉన్న డ్రగ్స్, మెడిసిన్స్‌పై ఉన్న ధరల విధానం బాధిస్తూనే ఉంటుందని నాగేశ్వరరావు విమర్శించారు

రైతాంగ పోరాటం.. శ్రామిక వర్గ పోరాటం

- 10వ తేదీ నుంచి 17 వరకు వారోత్సవాలు
- 17న ఖమ్మం జిల్లా జనగామలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు
- హాజరుకానున్న సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

శ్రామిక వర్గ పోరాటమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని.. హిందూ, ముస్లిం పంచాయితీగా బిజెపి ప్రచారం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. చరిత్రను వక్రీకరిస్తూ మతాల మధ్య చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని పాషా-నరహరి స్మారక కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1946-1951 మధ్య నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన వీరోచిత పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమని అన్నారు. భూస్వాములు, నిజాం సాయుధ దళాలైన రజాకార్లను ఎదుర్కోవడానికి రైతులు, మహిళలు, పిల్లలు గెరిల్లా దళాలుగా ఏర్పడి ఉద్యమించారని గుర్తు చేశారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని తెలిపారు. వారి త్యాగాన్ని గుర్తుచేస్తుకుంటూ వారం రోజుల పాటు సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భారీగా నిర్వహించాలన్నారు. ఈ నెల 17న ఖమ్మం జిల్లా జనగామలో నిర్వహించనున్న వారోత్సవాల ముగింపు బహిరంగసభలో తమ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం బేబీ పాల్గొంటారని తెలిపారు. ఈనెల 12న సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా అన్ని జిల్లాలు, మండలాల్లో సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్, చంద్రమోహన్, కె.జగన్, ఈ.నరసింహ, కె.భాస్కర్, జగదీష్, కవిత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

- మనవడు మరణాన్ని తట్టుకోలేక నాయనమ్మ మృతి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. గోవిందరావుపేటలో జరిగిన ప్రమాదంలో బాలుడు మరణించాడు. అతని మృతిని తట్టుకోలేక నాయనమ్మ ప్రాణాలు వదిలిన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో జిల్లా కేంద్రంలోని బాబుసింగ్‌పల్లికి చెందిన మామ, అల్లుడు కోడేపాక నరసయ్య (50), కోవల సంజీవ్ (35) గణేష్‌చౌక్ నుంచి బాంబులగడ్డ వైపు బైక్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు టాటా ఏస్ వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు. మృతదేహాలను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు. గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన కొప్పునాతి వీరబాబు ప్రథమ కుమారుడు హర్ష సాయి (4) గురువారం సాయంత్రం గోవిందరావుపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ కింద పడి మృతిచెందాడు. ఆ దుర్ఘటనను జీర్ణించుకోలేక హర్షసాయి నాయనమ్మ నీలమ్మ శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై కన్నుమూశారు. ఒకే కుటుంబంలో వరుసగా చోటుచేసుకున్న ఈ విషాదకర సంఘటనలతో బంధువులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని యూరియాను వెంటనే సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రానికి కేటాయించిన యూరియాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోరింది. ఈమేరకు శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, టి.సాగర్ ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులను యూరియా కొరత వెంటాడుతున్న నేపథ్యంలో అరలీటరు నానో యూరియాను బలవంతంగా అంటగట్టి రూ.225లు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎకరాకు లీటరు నానో యూరియా కోసం, దాన్ని డ్రోన్ ద్వారా చల్లేందుకు మొత్తం రూ.700లు ఖర్చు అవుతున్నదని తెలిపారు. యూరియా అందక, నానో యూరియా ఖర్చు భరించలేక రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వస్తున్న యూరియాను వ్యాపారులు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని విమర్శించారు. బస్తా ధరను రెట్టింపు చేసి రైతులకు అమ్ముతున్నారని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులందరికీ యూరియా సక్రమంగా అందేటట్టు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు వెంటనే యూరియా వేయాల్సి ఉందనీ, అందువల్ల రైతులకు వెంటనే యూరియాను అందించాలని వారు డిమాండ్ చేశారు.

పాలకులే నెగెటివ్ మైండ్‌సెట్‌తో ఉంటే ఎలా?

- కాంగ్రెస్ పాలనతో విసిగెత్తిన ప్రజలు
- మళ్లీ బిఆర్‌ఎస్ అంటున్న జనం : హరీశ్ రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. లండన్‌లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో తెలంగాణను నెంబర్ వన్‌గా మార్చామని తెలిపారు. అంతకుముందు దేశంలో బెంగాల్ ఆచరిస్తుంది... దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేదని, బిఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ ఆచరిస్తుంది...దేశం అనుసరిస్తుంది అనే స్థాయికి తీసుకొచ్చామని తెలిపారు. పర్ క్యాపిటా ఇన్‌కమ్, పర్ క్యాపిటా పవర్, జిఎస్‌డిపి గ్రోత్, ప్రతి ఇంటికి నల్లా నీరు, పరిశ్రమలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్, మిషన్ భగీరథతో 3 సంవత్సరాల్లో 30 వేల చెరువులను నింపినట్టు హరీశ్ రావు తెలిపారు. మిషన్ భగీరథ అధ్యయనానికి కేంద్రం రాష్ట్రానికి అధికారులను పంపించిందని గుర్తుచేశారు. రైతుల కోసం దేశంలోనే నగదు బదిలీ చేసి, ప్రతి ఏటా రూ.10 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా, 7.7 శాతం గ్రీన్ కవరేజీని పెంచిందని తెలిపారు. మాతా, శిశు మరణాలను తగ్గించి దేశంలో మూడో స్థానానికి వచ్చామని, బిఆర్‌ఎస్ అధికారంలో ఉంటే ఆ విషయంలోనూ నెంబర్ స్థానానికి రాష్ట్రం వచ్చేదన్నారు.

మల్లన్నసాగర్ నుంచి మూసీకి నీళ్లు తీసుకెళ్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని, ఆ మేరకు రూ.7 వేల కోట్లతో టెండర్లు పిలిచారని హరీశ్ రావు తెలిపారు. మల్లన్నసాగర్ మునిగిపోయేదే అయితే కాళేశ్వరం నీళ్లను మూసీకి ఎలా తీసుకెళ్తారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన గంధమల్ల ప్రాజెక్టుకు సోర్స్ కాళేశ్వరమే అని హరీశ్ రావు స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్‌ఎస్ ప్రయత్నాల వల్లే ఇప్పటికీ తెలంగాణలో అధిక పంట పండుతుందని తెలిపారు. రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్లలో మరమ్మతులు అయిపోయే మేడిగడ్డకు రూ.ఒక లక్ష కోట్ల దుర్వినియోగమంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బతినేలా రాజకీయం చేయొద్దని హితవు పలికారు.

గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రారంభ సభలో ఘర్షణ

- మంత్రి కోమటిరెడ్డి ప్రసంగాన్ని అడ్డుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు
- నల్లగొండలో వినాయకుడి విగ్రహం వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నల్లగొండ జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రారంభ సభలో ఘర్షణ తలెత్తింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తుండగా.. గణేష్ ఉత్సవం వద్ద రాజకీయాలెలా మాట్లాడతారంటూ బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. పట్టణంలో ప్రతిష్టాత్మకమైన ఒకటవ నెంబర్ వినాయక విగ్రహం వద్ద శుక్రవారం శోభాయాత్ర ప్రారంభానికి ముందు సభ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సభలో రోడ్లు, భవనాలు, సినిమా ఫొటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రసంగంలో జిల్లాలో అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించారు. దాంతో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. గణేష్ ఉత్సవం దగ్గర రాజకీయ రచ్చ ఏంటని ప్రశ్నిస్తూ దూసుకెళ్లారు. దీంతో పోలీసులు నాగం వర్షిత్‌రెడ్డిని చుట్టుముట్టి ముందుకు వెళ్లకుండా అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తలరించారు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బైటాయింపు

గణేష్ ఉత్సవాల దగ్గర మంత్రి రాజకీయాలు ప్రస్తావించడం సరికాదని, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డిని పోలీసులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నిరసనగా బైటాయించారు. వర్షిత్‌రెడ్డిని విడుదల చేసే వరకు నిమజ్జనం యాత్ర ప్రారంభించేది లేదంటూ భీష్మించుకూర్చున్నారు. ఎస్‌పి శరత్‌చంద్రపవార్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించినా స్పందించడం లేదన్నారు. దాంతో కొద్ది సమయం తర్వాత నాగం వర్షిత్‌రెడ్డిని పోలీసులు విడుదల చేయడంతో వివాదం సద్దుమణిగింది.

మంత్రి ఉత్తమ్‌తో డెన్మార్క్ రాయబారి క్రిస్టేన్సన్ భేటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా వాణిజ్య, పారిశ్రామిక రంగంలో రెండు దేశాల మధ్య మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాలుగా అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్‌సిటీగా రూపాంతరం చెందుతున్న హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణా రాష్ట్ర విశిష్టతను మంత్రి ఉత్తమ్ ఆయనకు వివరించారు. ఐటి రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో ఇక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక వసతులు, ఫార్మా రంగంలో పురోగతిని ఆయన వివరించారు. ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పారిశ్రామిక వేత్తలు తరలి వస్తున్నారని, డెన్మార్క్ లాంటి దేశం కూడా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఇంటీరియర్స్‌పై సగటున రూ.4.9 లక్షల వ్యయం

- మ్యాజిక్‌బ్రిక్స్ వెల్లడి

హైదరాబాద్ : నగరంలో హోం ఇంటీరియర్స్ మార్కెట్ వేగంగా పెరుగుతోంది. 2030 నాటికి దీని విలువ 2.9 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.25వేల కోట్లు)కు చేరుతుందని ఆన్‌లైన్ రియల్ఎస్టేట్ పోర్టల్ మ్యాజిక్‌బ్రిక్స్ అంచనా వేసింది. మ్యాజిక్ బ్రిక్స్ విడుదల చేసిన 'బియాండ్ వాల్స్: ట్రెండ్స్ అండ్ ప్రొజెక్షన్స్ ఇన్ ఇండియాస్ హోం ఇంటీరియర్స్ మార్కెట్' రిపోర్ట్ ప్రకారం.. హైదరాబాద్ గృహ యజమానులు ఇంటీరియర్స్‌పై సగటున రూ.4.9 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఇది ఢిల్లీలో రూ.5.8 లక్షలుగా, బెంగళూరులో రూ.5.2 లక్షలుగా ఉంది. సరైన ఇంటీరియర్స్ ఒక ఆస్తి రీసేల్ విలువను 70 శాతం వరకూ పెంచగలదని తెలిపింది. అద్దె విలువలలో కూడా పది శాతం నుంచి 45శాతం వరకు పెరుగుదల సాధ్యమవుతుందని వెల్లడించింది. కాగా.. రెండు, మూడు పడక గదుల ఇళ్లలోనే ఇంటీరియర్‌కు ఎక్కువ డిమాండ్ ఉందని పేర్కొంది.

బిహెచ్‌ఇఎల్ ఎల్లయ్య మృతి పట్ల కెటిఆర్ సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ కార్మిక నాయకుడు బిహెచ్‌ఇఎల్ ఎల్లయ్య మరణం పట్ల బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎల్లయ్య పాత్ర, కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అపూర్వం అని పేర్కొన్నారు. సాధారణ కార్మికుడిగా జీవితం ప్రారంభించి, బిహెచ్‌ఇఎల్ కార్మికులందరికీ ఒక బలమైన గొంతుకగా మారిన ఎల్లయ్య జీవితం ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. కార్మిక లోకానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. ఆయన మరణం కార్మిక లోకానికే కాక, తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మహా నిమజ్జనానికి సర్వం సిద్ధం

- సాగరతీరాన బాహుబలి క్రేన్ సహా 40 క్రేన్‌లు
- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్‌లో మహా వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధమైంది. గణేష్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం హుస్సేన్‌సాగర్ క్రేన్ 4, 5 పాయింట్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో జిహెచ్‌ఎంసి, పోలీస్ శాఖలతోపాటు అన్ని విభాగాలు వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. గణేష్ ఉత్సవ సమితులతో సమన్వయం చేస్తూ మహా నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 1.50 లక్షల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందని తెలిపారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ సజావుగా నిమజ్జనం జరిగేలా ఒక బాహుబలి క్రేన్ సహా మొత్తం 40 క్రేన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. గణేష్ ఉత్సవ సమితితో సమన్వయం చేసుకుంటూ ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చూస్తామన్నారు. అలాగే, బాలాపూర్ శోభాయాత్ర సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గం రోడ్ల మరమ్మతులు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు నిమజ్జన కార్యక్రమాలు, శోభాయాత్ర ఆటంకాలు లేకుండా సాగేందుకు 30 వేల మంది పోలీసులు, షీ టీమ్‌లతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. సిసి కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

భారీ బందోబస్తు

గణేష్ నిమజ్జనోత్సనం నేపథ్యంలో హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 35వేల మందికిపైగా పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే నిమజ్జన ప్రక్రియ కొనసాగుతుండటంతో ఆ ప్రాంతాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డిజి సివి ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ డా.సుధీర్‌బాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 25వేల మందికిపైగా పోలీసులతోపాటు 125 ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6వేల మంది పోలీసులతోపాటు అదనంగా మరో వెయ్యిమంది సిబ్బందిని అందుబాటులోకి తెచ్చారు. నిమజ్జన ప్రక్రియ ఆలస్యం కాకుండా అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేశారు. డ్రైవర్లను, మేకానిక్‌లను, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. రాత్రిపూట నిమజ్జన సమయంలో ప్రమాదాలకు ఆస్కారముందని, నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని సిపిలు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన ప్రక్రియలో పాల్గొనొద్దని చెప్పారు.

ఇన్సిడెంట్ ఫ్రీగా జరిగేలా ఏర్పాట్లు..: మేయర్

మహా నిమజ్జనం వేడుకలు ఇన్సిడెంట్ ఫ్రీగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి చెప్పారు. నగర వ్యాప్తంగా నిమజ్జన పాయింట్‌ల వద్ద 134 స్టాటిక్ క్రేన్‌లు, 269 మొబైల్ క్రేన్‌లు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు, విభాగాల సహకారంతో నిమజ్జనం సజావుగా జరిగేలా జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్‌వి.కర్ణన్, అధికారులు పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. నిమజ్జన పాయింట్లలో 200మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు.